ఈనాడు E-PAPER

June 22, 2018

గృహహింసతో తగ్గుతున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి

• ఏపీ ప్రాధాన్యాల ప్రాజెక్టు అధ్యయనం

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీలపై గృహ హింస మూలంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 1.8 శాతం తగ్గిపోతోంది. దీని విలువ రూ.13,000 కోట్లు అని ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యాల ప్రాజెక్టు అధ్యయనం తేల్చింది. దీని నియంత్రణకు సిఫార్సు చేసిన కార్యక్రమా లపై రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఖర్చు చేస్తే రూ.20 ప్రతిఫలం లభిస్తుందని పేర్కొంది. ఏపీ ప్రభుత్వం వివిధ రంగాలపై చేస్తున్న ఖర్చుతో ఎలాంటి విధానాలను అమలు చేస్తే మెరుగైన సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధ్య పడుతుంది? గరిష్ఠ ప్రయోజనం చేకూరుతుంది? అనే అంశంపై టాటా ట్రస్ట్స్, కోపెన్‌హాగెన్ కాన్‌సెన్సస్ కేంద్రాలు 'ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యాల ప్రాజెక్టు' పేరిట సంయుక్తంగా అధ్యయనం నిర్వహించాయి. రాష్ట్రంలోని దాదాపు 600 మంది అధికారులు, నిపుణులతో చర్చించి, వారి నుంచి సమాచారం సేకరించి దాని ఆధారంగా మొత్తం 22 రంగాల్లోని 77 అంశాలను విశ్లేషించి పరిశో ధన పత్రాలను సిద్ధం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా పేరు గడించిన ఆర్థికవేత్తలతో ఏర్పడిన ప్రముఖుల మండలి



వివరాలు వెల్లడిస్తున్న బియార్న్ లోమ్‌బర్గ్

ఈ అధ్యయనం చేసింది. ఆ ఫలితాలను కోపెన్‌హాగెన్ కాన్‌సెన్సస్ అధ్యక్షుడు డా.బియార్న్ లోమ్‌బర్గ్ విజయ వాడలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో వెల్లడించారు.

- రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ పరి మాణం ఏటా దాదాపు రూ.25 వేల కోట్ల మేర పెరు గుతోంది. ఈ అదనపు నిధులను పోషకాహారం, విద్య, ఆరోగ్యం, గృహహింస నిర్మూలన కార్యక్రమాల పైన వెచ్చిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యపడతాయి.
- గర్భిణులకు పౌష్టికాహారం సరఫరా చేసే కార్యక్ర మంపై వెచ్చించే ప్రతి రూపాయికి రూ.40 ప్రతిఫలం ఉంటుంది.
- పోషకాహార లోపం, ఆరోగ్యపరమైన అంశాల్లో శ్రద్ధ పెట్టి చేసే ప్రతి రూపాయి ఖర్చుకు రూ.69 ప్రయో జనం పరోక్షంగా కలుగుతుంది.
- ఏపీలో గుండె సంబంధిత వ్యాధుల తీవ్రత అధికంగా ఉంది. దీన్నీ నియంత్రించేందుకు 30-69 వయోవర్గా నికి చెందిన వారికి ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించగలిగితే 13 ఏళ్ల వ్యవధిలో 2.6 లక్షల మరణా లను అరికట్టొచ్చు.
- మా అధ్యయన అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్ర బాబుకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించాం. వాటి అమలుకు అవసరమైన కార్యాచరణ రూపొందిం చాలని ముఖ్యమంత్రి సూచించారు. రెండు నెలల్లో కార్యాచరణ సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం.

ఆర్థిక వేత్తల ప్రముఖుల మండలిలో.. నార్వే దేశానికి చెందిన నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ ఫిన్ కిడ్ ల్యాండ్, ఆక్స్‌ఫాం ఇండియా సీఈవో నిషా అగర్వాల్, గ్లోబల్ అలయెన్స్ ఫర్ ఇంప్రూవ్డ్ న్యూట్రిషిన్ అధ్యక్షు రాలు వినితా బాలీ, ఇండియన్ ఎకనమిక్ అసోషియేషన్ అధ్యక్షుడు మహేంద్ర దేవ్‌లు ఉన్నారు.

© 2018 all rights reserved